

















# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**

**పైలెట్ ప్రాజెక్టు మూసాపేట్**

**మండలం చక్రాపూర్‌లో రెవెన్యూ సదస్సు**

**రైతుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ**


రైతుల నుంచి ఫిర్యాదులు తెలుసుకుంటున్న కలెక్టర్

**మూసాపేట, మే 5 ప్రభాతవార్త :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయిసూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట్ మండలం చక్రాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, తునికిని పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావుతో కలిసి పాల్గొన్నారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూసా పేట్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూముల ను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మూసాపేట్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్ వ్యవసాయ శాఖ ద్వారా అక్కడే చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో నేటి నుంచి ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ కలెక్టర్‌కు వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఆప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వివరాలు డిజిటలైజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పౌరునికి ఆధార్ సంఖ్య లాగా రైతుకు 14 అంకెల విశిష్ట సంఖ్య కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 86 గ్రామాల్లో నిర్వహించినట్లు, ప్రతి రోజూ 86 గ్రామాల్లో నెలాఖరు వరకు నిర్వహించి రైతు రిజిస్ట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద గ్రామాల్లో 3 రోజులు, చిన్న గ్రామాల్లో 5 రోజులు ఉండి వివరాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పిఎం కిసాన్, ఇతర పథకాల అమలుకు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు.

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట







# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లాలో భూ భారతి చట్టం అమలులో**

**పైలట్ ప్రాజెక్టుగా పెంట్లవెల్లి మండలం ఎంపిక : కలెక్టర్ బాదావత్ సంతోష్**


రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 5 ప్రభాతవార్త:** భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియాజకవర్గం పెంట్లవెల్లి మండలం మహేశ్వరం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండలం మహేశ్వరం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం అమలులో భాగంగా ప్రజల నుండి భూ సమస్యలపై, దరఖాస్తులను స్వీకరించి రసీదును అందించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే అన్ని మండల కేంద్రాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెంట్లవెల్లి మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం, హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరం గా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకుసహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకొని, భూవివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను పెంట్లవెల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూగ్రామాలలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్‌డెస్క్, జనరల్ డెస్క్‌ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకు నేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈసదస్సులలో ఆర్డీఓ బన్సీలాల్, తహశీల్దార్ విజయ్‌కుమార్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.















## ఇసుక అక్రమ రవాణాను నివారించాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి**

**ఉప్పునుంతల ,మే 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుందుభి వాగు నుంచి అనుమతుల పేరిట జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా నివారించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరు లేకుండా స్థానిక రెవెన్యూ అధికారులు కూపన్లు జారీ చేసి అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన వివరించారు. మన ఊరు మన ఇసుక ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇసుక రవాణా చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఆఫ్‌లైన్‌లో ఇసుక రవాణా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. పైలట్ ప్రాజెక్టుల కింద ఎంపిక చేసిన లబ్ధిదారుల వద్దనున్న ప్రొసీడింగులను ఉపయోగించుకొని ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా అధికారులు, నాయకులు వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు ఇట్టి అక్రమ రవాణా పై తగు విచారణ జరిపించి దుందుభి వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రంలో కలెక్టర్‌ను కోరారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి**

**మక్తల్, మే 5 ప్రభాతవార్త:** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలు పే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పిలుపుని చ్చారు. మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్‌లో సోమవారం మక్తల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు డిసిసి అధ్యక్షుడు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. నూతనంగా మండల, బ్లాక్ కమిటీల నియామకం కోసం కసరత్తును చేస్తున్నామన్నారు. ఆయా పదవులకు పోటీపడే నాయకులు, ఆశావహులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని పార్టీ వైపు ఆకర్షితులను చేయాలన్నారు. కార్యక్రమంలో న్యూ మాన్, ధారాసింగ్ నాయక్, జి.బాలకృష్ణారెడ్డి, రాధా లక్ష్మా రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, వేణుగౌడ్, వార్ల విజయ్ కుమార్, సంధ్యారెడ్డి, గణేష్ కుమార్, రవికుమార్, గడ్డంపల్లి హనుమంతు, చెన్నయ్య సాగర్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## మామిళ్ళపల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**ఉప్పునుంతల, మే 5 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనురాధలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, డా. చిక్కుడు అనూరాధ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, ఆలయ కమిటీ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఏను సన్మానిస్తున్న పాలక సభ్యులు

## ఈనెల 7 నుంచి రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**ఉప్పునుంతల మే 5 ప్రభాతవార్త :** ఈనెల 7 నుంచి రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు జేపిసి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మోహన్ లాల్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీల యువత స్వయం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరూ ఈ ఇంటర్వ్యూ కు హాజరుకావాలని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ నెల 7న మైనారిటీలకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు .ఈ నెల 8న ఎస్సీలకు,12న బీసీలకు, 13న ఎస్టీలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. మండల స్థాయి కమిటీలు ఇంటర్వ్యూలలో పాల్గొని అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన దరఖాస్తు చేసుకున్న యూనిట్ల సాధ్యాసాధ్యాలపై చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. కావున రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ సకాలంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీశేష దాసుల రథోత్సవం

**ఆదిశిల క్షేత్రం మల్దకల్‌లో కొలువైన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి**

**మల్దకల్ మే 5 ప్రభాతవార్త:** దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం మధ్యారాదన సందర్భంగా అవమాన హోమం నిర్వహించారు. శ్రీ శేషదాసుల ఉత్సవ విగ్రహంతో రథోత్సవాన్ని వందలాది భక్తుల మధ్య నిర్వహించారు. దేవాలయం నుండి శేషదాసుల కట్ట వరకు నిర్వహించి అనంతరం వేద పండితులు మంత్రాలయం రాఘవేంద్ర చారి, పవమానాచారి, బెంగళూరు గురు ప్రసాద్ చారి, హైదరాబాద్ జయ రామాచారి, శశాంకదాస్ లు పురాణ ప్రవచనాలు వినిపించారు. అనంతరం వెంకోబరావు కుమారుడు వరదెంద్ర సంగీత కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు శేషగిరిరావు, దీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్, విష్ణు ,శశాంక, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, భీమసేన చారి, చాగాపురం ప్రదీప్, మోహన్ రావు,రమేష్, గిరి రావు, మధుసూదన్ రావు, బాబురావు, మనోహర్ రావు, సీతారామరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.



శ్రీ శేషదాసుల ఉత్సవ ఊరేగింపు

## నేడు యన్మన్‌గండ్లలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**నవాబుపేట, మే 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎన్మనగండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో గల భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మంగళ వారం సాయంత్రం 5 గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. హైదరాబాద్ కళాకారులచే గోరేటి నాగరాజు కళాబృందం ఆటపాటలతో పలు కార్యక్రమాలు వక్తల బోధలు నిర్వహిస్తామని అంబేద్కర్ విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్తలు ఉస్మానియా యూనివర్సిటీ బహుజన ఉద్యమకారులు వస్తున్నారని జిల్లావ్యాప్తంగా బహుజనులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, సబ్బండ వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.సాయంత్రం 5గంటలకు కళాకారుల ఆటపాటలతో ప్రారంభం కార్యక్రమం ఉంటుందని ఏడు నుంచి ఎనిమిది గంటలకు రాత్రి భోజనం వసతి కల్పిస్తున్నామని ఈ సందర్భంగా కొల్లూరు విష్ణు విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు

## కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్

**శ్రీరంగాపూర్,మే 5 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ప్రారంభించడం జరిగింది. దొడ్డురకం ధాన్యానికి మద్దతు ధర త్రి గ్రేడ్ రూ.2320 కామన్ గ్రేడ్ రూ.2300 నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, అయ్యవారిపల్లి వేణు, లక్ష్మణ్, పెబ్బేరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. రాజేష్, ఆనంద్ సాగర్, కురుమూర్తి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేద కుటుంబాలకు లబ్ధి

**మంజూరైన లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇంటిని తక్కువ ఖర్చుతో నిర్మించుకోవచ్చు**

**గోపల్ దిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఇటిక్యాల, మే 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు గ్రామం కింద గోపాల్‌దిన్నె గ్రామం ఎంపిక కాగా గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో వాటిని లబ్ధిదారులు తక్కువ ఖర్చుతో నిర్మించుకొని పేదలు లబ్ధి పొంది కుటుంబంతో సంతోషంగా గడపవచ్చని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ కొలతలు అలాగే ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ పూర్తి కావడానికి లబ్ధిదారులు ఘనంగా ఖర్చు ఎంత అవుతుందో స్వయంగా తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారుడు నిర్మాణానికి ఆసక్తి చూపకపోవడంతో అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తన వద్ద ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదని వివరించారు. గుడిసెలు ఉన్నవారు ఇందిరమ్మ నిర్మాణం చేపట్టడంతో ఆ ఇండ్లను పరిశీలించి వారు ఉంటున్న గుడిసెలను కూడా పరిశీలిస్తూ తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకుంటే ప్రభుత్వం 5 లక్షల రూపాయలు చెల్లిస్తుందని నిబంధనల ప్రకారం నిర్మించుకుంటే ప్రభుత్వ సహాయంతోనే ఇంటిని పూర్తి చేసుకోవచ్చన్నారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామం కింద గోపల్‌దిన్నె ఎంపిక కాగా మంజూరైన ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకొని ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం పొందాలని బిల్లులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా హౌసింగ్ శాఖ పిడి, ఎంపీడీవోను పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 55 బేస్‌మెంట్ దశలో, 8 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని ముగ్గురు లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు విడుదలయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేస్తూ వారికి సకాలంలో బిల్లులు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి కాశీనాథ్ నాయక్, ఎంపీడీఓ అజార్ మోహియుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**భూ భారతి దరఖాస్తులను సాధ్యమైనంత వరకు**

## త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెకర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి,మే 5 ప్రభాతవార్త:** భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణకు పైలెట్ మండలంగా గోపాల్‌పేటను ఎంపిక చేసిన నేపథ్యంలో సోమవారం చెన్నూరు, జయన్న తిర్మలాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జయన్న తిర్మలాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. మొత్తం వచ్చిన దరఖాస్తులు, ఏ రకమైన దరఖాస్తులు వచ్చాయో స్వయంగా పరిశీలించారు. చెన్నూరు గ్రామంలో మొత్తం 36 దరఖాస్తులు, జయన్న తీర్మలాపూర్ గ్రామంలో 25 వెరసి 61 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ పాండు వివరించారు. అందులో సెక్సేషన్ 18, మిస్సింగ్ సర్వే 2, పెండింగ్ మ్యుటేషన్ 1, డిజిటల్ సైన్ 1, ఎక్స్టెంట్ వేరియేషన్ 2, నేమ్ కరెక్షన్ 5, పార్ట్ బి 1, అసైన్డ్ పట్టా 3, ఇతరములు 28 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీసులు జారీ చెయ్యాలని సూచించారు. కుటుంబ సభ్యుల ధృవ పత్రాలకు ఒక మీసేవ సిబ్బందిని సిస్టమ్‌తో పాటు వెంట కూర్చోబెట్టుకొని త్వరగా అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్‌పేట తహసిల్దార్ పాండు, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## వేసవిలో తాగునీటి ఏద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు**

**గద్వాల,మే 5,ప్రభాతవార్త:** వేసవిలో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో తాగునీటి అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే నెల రోజులు చాలా కీలకమని అధికారులు అంతా అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అవసరమైన బల్క్ వాటర్ సప్లై,ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు,చేతి పంపులు,ప్రైవేట్ బోర్ వెల్స్,ట్యాంకర్లు తదితర అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు.నీటి డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా మరమ్మత్తులు అవసరమైతే, డి.యం.ఎఫ్.టీ నిధులతో పనులను చేపట్టాలన్నారు. గ్రామంలో ఎక్కడైనా నీటి కొరత కనిపించిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని డిపిఓకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. వేసవికాలంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మిషన్ భగీరథ అధికారులు,డిపిఓ,ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకట్ రమణ,ఈ.ఈ (గ్రిడ్) పరమేశ్వరి,ఈ.ఈ (ఇంట్రా) శ్రీధర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.



తాగునీటి శాఖధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

## నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి: డి.నారాయణ

**వనపర్తి రూరల్, మే 5 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అన్నారు. సోమవారం రోజున బిజెపి పట్టణ అధ్యక్షుడు ఏ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎం.వెంకటేశ్వర్లుకి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలను పక్కనపెట్టి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కమిటీ వేసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు చేర్చి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చేసే ప్రభుత్వ సహాయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఉన్నాయని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పథకం కాదని కావున ఇందిరమ్మ ఇళ్ల కమిటీని వార్డుల వారిగా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులే కాకుండా అన్ని రాజకీయ పక్షాలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజాసంఘాలను, మహిళా సంఘాలను మమేకం చేసి నూతన కమిటీలను ఎంపిక చేయాలని గతంలో ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో నూతనంగా ఎంపికైన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ప్రభుత్వ అధికారులు సమన్వయంతో సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి పేదవాడి సొంత ఇంటికల నిజం చేయాలని తెలిపారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకొని పాత కమిటీలను రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ కమిటీ తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఏకపక్ష ఇందిరమ్మ ఇళ్ల జాబితా రద్దుచేసే వరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, బిజెపి నాయకులు ఏ.మంజుల, గోపాల్ యాదవ్, ఏ.కుమార్, పెద్దిరాజు, గంధం ప్రవీణ్ కుమార్,ఏ.రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

## ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితా సిద్ధం చేయాలి

**- అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయవద్దు**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి, మే 5 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి నాగర్‌కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాడూరు, తెల్కపల్లి, నాగర్‌కర్నూల్, బిజినపల్లి, తిమ్మాజీపేట, మండలాలు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అర్హుల జాబితాపై మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్‌లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు, ఎన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు, మార్కింగ్ అయినవి ఎన్ని, నిర్మాణ పనులు ప్రారంభించినవి ఎన్ని అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఏరోజుకు ఆరోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలని మండల ప్రత్యేక అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, గృహ నిర్మాణ అధికారి సంగప్ప, గృహ నిర్మాణ ఏఈ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

## ప్రజాపాలనలో నాలుగు దరఖాస్తుల స్వీకరణ

**నవాబుపేట, మే 5 ప్రభాతవార్త :** నవాబుపేట మండల కేంద్రం లోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా సోమవారం నాలుగు ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీవో జయరాం నాయక్ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారుల దృష్టికి వచ్చిన అర్జీలను అతి తొందరలో పరిష్కారం చూపబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు అధికారులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**నవాబుపేట, మే 5 ప్రభాతవార్త :** గత నెల ఏప్రిల్ 28 తారీఖున వివాహిత అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని గ్రామాలలో చోటుచేసుకుంది. పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొండనోల్ల యాదమ్మ భర్త శేఖర్ (35). గతనెల 28వ తారీకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటిలో నుంచి బయటికి వెళ్లిపోయింది.నేటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వారి బంధువులను విచారించగా ఇక్కడికి రాలేదని తెలియడంతో కుటుంబ సభ్యులు నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మక్తల్‌లో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**మక్తల్, మే 5 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి, భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై పోరాటం కొనసాగించారన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం నేటితరం యువత భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఉందని వారన్నారు. కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి. బాలకృష్ణారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఎం. కృష్ణ, కేజీ రామచందర్, కె.సూర్యం, బి. రాము, కిరణ్,భాస్కర్,శారద,రాజు,ఆనంద్,సంధ్య పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షుడుగా గోపాల్

**బాలానగర్ మే 5 ప్రభాతవార్త :** బాలానగర్ బీజేపీ మండల అధ్యక్షుడిగా సూరారం గ్రా మపంచాయతీ శంకరాయపల్లి తండాకు చెందిన పాత్లావత్ గోపాల్ నాయక్ నియామకమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలోని నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. మండల అధ్యక్షుడుగా నియమించినందుకు ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెల్ ఫోన్ దొంగల అరెస్టు రిమాండ్



నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐ కె. శ్రీనివాస్

**బిజినేపల్లి మే 5 ప్రభాతవార్త:** రద్దీ ప్రాంతాల్లో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సెల్ ఫోన్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ కె. శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కొంతకాలంగా రద్దీప్రాంతాలైన బస్టాండ్లు సంతలు జనాలు గుంపులుగా ఉన్న ప్రాంతాల్లో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను సీసీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. బిజినపల్లి మండల కేంద్రంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న దొంగలను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా 17 సెల్ ఫోన్లు ఒక కారు స్వాధీనపరచుకున్నట్లు వివరించారు. వ్యాపార దుకాణాలు, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలను అరెస్టు చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్ఐ అభినందించారు.

## యువత స్వశక్తితో ఎదగాలి: మాజీ ఎంపీపీ

**రాజాపూర్, మే 5 ప్రభాతవార్త :** నేటి యువత స్వశక్తితో తమకు నచ్చిన రంగంలో రాణిస్తూ దిన దినాభివృద్ధి చెందాలని మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో ఏబీవీపీ నాయకులు హన్మగళ్ళ బాలరాజ్ ఏర్పాటు చేసిన అమ్మ బుక్ సెంటర్‌ను మాజీ ఎంపీపీ నర్సింలుతో పాటు పలు పార్టీల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మంచి మార్గాన్ని ఎంచుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు యువకులు, పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి

■ నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట టౌన్, మే5 ప్రభాతవార్త:** జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్ట రేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ జిల్లాలో నిర్వహిస్తున్న 50 వేసవి శిబిరాల నిర్వహణ తీరు గురించి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 15రోజులు పాటు కొనసాగే శిక్షణలో రోజువారి అంశాలను ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాలని ప్రతి కేంద్రానికి నలుగురు వాలంటీర్లను తప్పనిసరిగా నియమించుకొని 100 మంది విద్యార్థులు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని అన్నారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు క్యాంపును సందర్శించి ఆంగ్లం, గణితము, సైన్స్ ఎక్స్ ఫైర్ మెంట్లను నిర్వహించుటకు తగు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అవసరమైన సందర్భంలో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవచ్చని సూచిస్తూ కేజీబీవీలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపును మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్థానిక మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, అకాడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జి సిడిఓ నర్మద పాల్గొన్నారు.

## త్రీ డైమాండ్ పిన్ అందుకున్న లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 05 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు తాను చేసిన సేవలకు, మరియు క్లబ్‌కు అందించిన డబ్బులకు గాను లయన్స్ ఇంటర్నేషనల్ నుండి వచ్చిన త్రీ డైమాండ్ పిన్‌ను హైదరాబాద్ పిన్‌ఆర్ ఎంపైర్ వేదికగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో లయన్స్ మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌చే ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు, కాబోయే గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి సమక్షంలో అందుకున్నారు. తాను గవర్నర్‌గా ఉన్నపుడు ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు అత్యధిక స్థాయిలో డబ్బులు సమకూర్చి ఇరవై మీల్స్ ఆన్ వీల్స్ వాహనాలు తెప్పించి తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో, రాయచుర్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల ప్రాంగణంలో ప్రతిరోజు రోగుల వెంటవచ్చిన సహాయకులకు అన్న ప్రస్నాద ఉచితంగా అందిస్తున్నామని అవేకాక ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌లు, సిటీ స్కాన్‌లు కూడా చేయించి నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు రాధాకృష్ణ తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా ప్రపంచంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఇంటర్నేషనల్ వెంటనే స్పందిస్తుందని రాధాకృష్ణ తెలిపారు. త్రి డైమాండ్ పిన్ అందుకున్నందుకు ఆనందంగా ఉంది అని తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, మే5 ప్రభాతవార్త:** ఈ నెల 1 న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్‌షిప్‌లో బాలమణి 49 కేజీల కేటగిరీలో, శివరంజని 73 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్రీడాకారులను సన్మానించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీ నుండి చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయిలో ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని పేట జిల్లాకు గుర్తింపును ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేష్, అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్ పీడీలు బాలరాజ్, వెంకటేష్, సాయినాథ్, బాలరాజ్, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నారాయణపేట టౌన్, మే5 ప్రభాతవార్త:** రైతుల సాగు సమస్యలు పరిష్కరించి, అధిక దిగుబడులను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రొ జయశంకర్ వ్యవసాయ వర్సా విద్యాలయం సమిష్ఠిగా రైతు ముంగిట్లో శాస్రవేతలు అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించిన్నట్లు వ్యవసాయ పాలిటెక్నికల్ వైస్ ప్రిన్సిపల్ పరిమళా కుమార్, డా. జేడి సరిత ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్, నారాయణపేట శాస్త్రవేత్తలు ఈ నెల 5నుంచి జూన్15 వరకు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మద్దూరు, గుండుమల్ ,జాజాపూర్, పేదపల్లి, భైరంకొండ, కంసాన్‌పల్లి, గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది అన్నారు. ఈవానాకాలంలో రైతులు వేయవలసిన పంటలు, ఎంచుకోవలసిన విత్తనాలు, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలు వాడకం తగ్గించడం, సాగునీటి సద్వినియోగం, పంట మార్పిడి, పురుగు ఎరువులు,రసాయనాలను భద్రపరచడంనేల,హ్రసావరణ పరిరక్షణవంటి పద్ధతులు మెలకువలను రైతులకు ఇవ్వనున్నారు. శాస్త్రవేత్తలతో వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరుఅవుతారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు వారు కోర్యారు.

## డబుల్ బెడ్‌రూంల వద్ద విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**కల్వకుర్తి, మే 5 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్‌లకు శాశ్వత విద్యుత్ పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు డబుల్ బెడ్ రూం సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులు విద్యుత్ వైర్లకు కొండ్లు తగిలించుకొని ఉంటున్నారని, వర్షాకాలం సమీపిస్తున్న వలన ఈదురు గాలులకు వైర్లు తెగిపోయి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా ఫ్యాన్లు, బల్బులు, టీవీలు కాలిపోయే అవకాశం ఉన్నందున విద్యుత్తు మీటర్లు, ప్యానెల్ బోర్డులు, ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించి విద్యుత్ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలని మరియు డబల్ బెడ్ రూమ్‌ల వద్ద సిసి రోడ్లు వేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు.

అనంతరం కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్ఈతో, పంచాయతీ రాజ్ శాఖ వారితో వెంటనే మాట్లాడి, వారం లోపల పనులు చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బి.ఆంజనేయులు, కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షులు కృష్ణవేణి, సహాయ కార్యదర్శి సాయిబాబా,పద్మ, మరియు కిరణ్ చారి,చంద్రయ్య, బాలస్వామి, నాగరాజు, కృష్ణ, రాజు, లావణ్య, నవనీత, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే నా ఆత్మీయులు

■ కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

■ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా ఆత్మీయులని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి,డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ డాక్టర్ మల్లు రవిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి కారణంగానే ఎమ్మెల్యేగా గెలుపొంది మీ ముందు ఉన్నానని అన్నారు..ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేసి తన గెలుపునకు కృషి చేశారని..30 సంవత్సరాల తర్వాత ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది మీ వల్లనే అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్ని ఇబ్బందులూ పెట్టిన, ఎన్ని కేసులు పెట్టిన మీరు మొక్కవొని విశ్వాసంతో పార్టీ గెలుపునకు కృషి చేశారని, మీ సేవను జీవితంలో మరువబోనని, మీకుఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. అలాంటి కార్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి



ఎంపి మల్లురవిని సన్మానిస్తున్న దృశ్యం

కర్తల సంక్షేమం, వారి బాగోగుల కోసం, వారి కుటుంబ బాగోగుల కోసం నేను ఎల్లవేళలా పని చేస్తానని తెలిపారు. ఏ అర్ధరాత్రి అయిన సరేకార్యకర్త ఆపదలో ఉన్నాడంటే వారి కోసం అందు బాటులో ఉంటారని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త కూడా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారికి అర్థం అయ్యే విధంగా చెప్పాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ కూడా గ్రామాలలో సమన్వయంతో పని చేసిగ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి ఈ సారి కూడా కాంగ్రెస్ జెండా ఎగుర వేసి మల్ల ఒక సారి కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో చూపాలని వారిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.అంతకు ముందు సమావేశానికి హజరైన అతిథులను శాలువాలతో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలోగిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుకొత్తపల్లి వినోద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

నాగర్ కర్నూలు డీఈఓ రమేష్ కుమార్

**కల్వకుర్తి, మే 5 ప్రభాతవార్త:** వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్యంశ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి బాలికల రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంప్‌ను జ్యోతి ప్రజ్వళన చేసి డిఇఓ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, డ్యాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్, పెయింటింగ్స్ మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒకవిద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అంశాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని 20 కేజీబీవీల నుంచి విద్యార్థినులు శిక్షణకు రావడానికి కృషి చేసిన కేజీబీవీల ప్రత్యేక అధికారులను, ఉపాధ్యాయులను డిఇఓ రమేష్ కుమార్ అభినందించారు. ఈ క్యాంప్15 రోజులపాటు సక్రమంగా నడిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ శోభారాణి, కల్వకుర్తి యంఈఓ శంకర్ నాయక్, కల్వకుర్తి కేజీబివీ ప్రత్యేక అధికారి రమాదేవి, జిల్లాలోని వివిధ కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోండి

**చిన్నచింతకుంట, మే5 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితికి చెందిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి నాయకులు సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు, భూత్పూర్ సిఐ రామకృష్ణ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కావలి బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట రాములు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పర్దిపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన, ఎర్నాల గేటు వద్ద రోడ్డుకు పక్కల, పర్కాపూర్‌కు వెళ్లే రోడ్డు ప్రక్కన ఇనుప రాడ్లతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను పెట్టామన్నారు.శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వాహనాలతో ఇనుప రాడ్ల రాడ్లకు తగిలించి ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ఈ సంస్కృతి మంచి పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి పరిణామాలు గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని భంగం చేసినట్లు అవుతుందన్నారు. ఈ ఫ్లెక్సీలను ధ్వంసం చేయడంలో అధికార పార్టీల నేతలు పనేనని ఆయన అనుమానం వ్యక్తంచేశారు.ఇలాంటి వాటితో ప్రతిపక్ష పార్టీల నేతల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ఎండగడతామన్నారు.మేము ఎప్పటికైనా గులాబీ జెండా నీడలో పనిచేసే సైనికులమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పనిచేసిన గులాబీ దండు ఉద్యమకారులమైన తమపైఇలాంటి ఘటనలు ప్రభావితం చేయలేవని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మోహన్‌గౌడ్,రవీందర్‌రెడ్డి, రఘువర్ధన్‌గౌడ్, నాయకులు వట్టెం రాము,అజయ్ కుమార్‌రెడ్డి,సాయిలు యాదవ్, ఏకుల్ ,కావలిరాజు, కురుమూర్తి,రియాజ్,రవి, మహమూద్, మోహన్, కురుమూర్తిగౌడ్, వహీద్,ఇబ్రహీం, శేఖర్,విష్ణు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

## 18న కొల్లాపూర్‌లో జరిగే నిరాహార దీక్షకు తరలిరండి

బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసి రాష్ట్ర నాయకులు పిలుపు

**నాగర్‌కర్నూల్ / పెద్దకొత్తపల్లి, మే 5 ప్రభాతవార్త :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈనెల 18వ తేదీన కొల్లాపూర్‌లో జరిగే నిరాహార దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని 42 బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ కులాలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ జనాభాలో బీసీ వర్గాల వారే అధిక శాతంలో ఉన్నారని, కానీ బీసీ రిజర్వేషన్ల కేటాయింపు విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని 42 బిసి రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ రాష్ట్ర నాయకులు డా. అజయ్ కుమార్ యాదవ్,శివార్చక విజయ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్ విచారణ వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, అందుకు బీసీ కులాలన్నీ సంఘటితమై ఉద్యమించి రిజర్వేషన్లను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేసి నాయకులు వెన్న చర్ల సుబ్బయ్య, భాస్కర్, మత్స్యసహకార సంఘం పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, యాదవ సంఘం నాయకులు నక్కలపల్లి శ్రీనివాస్ యాదవ్, కురుమ సంఘం నాయకులు మాసయ్య, మల్లయ్య, సగర సంఘం నాయకులు శంకర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న వివిధ కులాల నాయకులు

## వరి ధాన్యాన్ని కొనాలని జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

**నారాయణపేట టౌన్, మే 5 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి తీసుకున్న వరి ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం దామరగిద్ద మండలం కాన్‌కుర్తి గ్రామం ఎర్రగుట్ట దగ్గరున్న గోదాం సమీపంలోని జాతీయ రహదారిపై సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో రైతులతో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అరుగాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాన్ కుర్తి సీవర్‌లో గల మార్కెట్ గోదాంలో నిల్వ చేసుకుంటారని చెప్పడంతో రైతులు ట్రాక్టర్లను తీసుకువెళ్లి క్యూలో నిలబెట్టుకొని ఉన్నా అధికారులు స్పందించడం లేదంటూ రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారులు స్పందించి ఇక్కడ ట్రాక్టర్‌లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకురాస్తారోకో విరమించేది లేదని పట్టుపట్టారు. విషయం తెలుసుకున్న పౌరసరఫరాలా జిల్లా మేనేజర్ సైదులు, డిఎస్ఓ బాల్‌రాజ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ధర్నా దగ్గరకు వచ్చి మిల్లర్లను ఒప్పించి రైతుల నుండి ధాన్యాన్ని తీసుకునే విధంగాచర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులతో బాటు రైతులు లాలప్ప, చెంద్రప్ప, నారాయణ పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

## దాయాదుల మధ్య గొడవలు: కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లాఘణపురం, మే 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వనం రాజేశ్వరి వారి కుటుంబంతో పాటు పాలివారైనా పెద్ద వెంకటమ్మతో భూమి తగాదాతో పాటు ఇంటి భాగ పరిష్కారం విషయంలో గొడవలు ఉన్నాయని ఈ విషయం మనసులో పెట్టుకొని సోమవారం వనం రాజేశ్వరి ఇంటి దగ్గర ఉండగా చిన్నదేవేందర్ తమ ఇంటి దగ్గరికి వచ్చి బూతు మాటలు తిడుతూ ఇతనితో పాటు చిన్నదేవేందర్ వనం రమేష్ వనం పాండు కలిసి తనను తన భర్తను బూతు మాటలు తిట్టి కొట్టారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, మే 5 ప్రభాతవార్త:** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడివినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు. భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులను తీసుకురావద్దని బాధితులు మాత్రమేవచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పీ తెలిపారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



**అమరచింత మే 5 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ రవి బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అబ్రహం, టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, చిన్న బాలరాజ్ మాట్లాడుతూ,అధికారులు రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు అధికారులకు కోరారు. అలాగే మున్సిపల్ కేంద్రంలో ప్రతి వార్డుకు 10ఇండ్లు మంజూరు చేయడం వల్ల లర్హులైన పేదలు నష్టపోతారని ప్రతి వార్డుకు 100 ఇండ్లు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిఎస్ రాజ్‌కుమార్, షంషీర్, కోరి శ్రీనివాసులు, డీజే శేఖర్, వీరితోపాటు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి



విద్యార్థినిని సన్మానిస్తున్న ఎంఈఓ

**తెలకపల్లి, మే5 ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మండల విద్యాధికారి సి.శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన కేకే రెడ్డి పాఠశాల విద్యార్థి సిహెచ్ సిరిని మండల విద్యాధికారి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అనుకున్న లక్ష్యాలనుసాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకరస్పాండెంట్ కె.లక్ష్మారెడ్డి,పాఠశాలప్రిన్సిపాల్స్ కార్తీక్ కుమార్,బాలు ఉపాధ్యాయులుపాషా,కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**బిజినపల్లి, మే 5 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవుల్లో విద్యార్థులలో సృజనాత్మకత,భాషా నైపుణ్యాలు,గణిత మూలాలు, యోగ,ఇండోర్ గేమ్స్,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల మూర్తిమత్వాన్ని మెరుగుపరచడానికి బిజినపల్లి మండలంలోని నంది వడ్డెమాను గ్రామంలో వేసవి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రఘునందన్ శర్మ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, వెంకట్ స్వామి యాదగిరి, హుస్సేన్, నాగిరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల శిక్షణా శిబిరాన్ని వినియోగించుకొని వ్యక్తిగత నైపుణ్యాలు క్రమశిక్షణ అలవర్చుకోవాలని మండల విద్యాధికారి పిలుపునిచ్చారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల వెంకటరమణారెడ్డి మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మే 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల వెంకట రమణా రెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చింతల వెంకట రమణారెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చింతట వెంకట రమణ రెడ్డి మృతి చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే వెంటపలువురు స్థానిక నాయకులు తదితరులు నివాళులర్పించారు.



# ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

## చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడండి: జి.చిన్నారెడ్డి



మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

**తెలకపల్లి, మే 5 ప్రభాతవార్త:** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే అంశంతో అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎన్నో రకాల సహకారాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని, రసాయనాలను తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, అవసరం మేరకు మాత్రమే యూరియాను వాడి ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన రసీదులను భద్రపరిచి కష్టకాలంలో పంటల నష్టపరిహారాన్ని పొందాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సబ్సిడీలకు సంబంధించిన విత్తనాలు యంత్రాలు యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నదని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి జె టి ఏయు డీన్ డాక్టర్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, పాలెం వ్యవసాయ అసిస్టెంట్ డీన్, ప్రొఫెసర్స్ డా. బి. పుష్పవాణి, డా. ఈ. సత్యనారాయణ, ఎన్.సుమలత, మండల వ్యవసాయ అధికారి నర్మద, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జి.రాజేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి రాజ్‌కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య గౌడ్, కేశవులు గౌడ్, మాజీ సర్పంచ్ సత్యపాల్ రావు, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మే 5 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్యతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

# ప్రజావాణికి 53 ఫిర్యాదులు

## ప్రజావాణి దరఖాస్థులు సత్వరమే పరిష్కరించాలి.. అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, మే 5,ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, మే 5 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్‌లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధించినవి 32 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

# ప్రమాదవశాత్తు బాయిలర్ మిల్లులో చెలరేగిన మంటలు

**పెబ్బేర్ ఏప్రిల్5 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు ఓ పారాబాయిల్డ్ రైస్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం జరిగి రూ. కోట్లలో నష్టం వాటిల్లిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని కొత్తకోట వెళ్లే నేషనల్ హైవే 44 పక్కన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పెబ్బేరు పట్టణ శివారులోని సాయి గోపాల్ ఇండో టెక్ ప్లాంటు పేరున ఉన్న పారాబాయిల్డ్ రైస్ మిల్లులో సోమవారం సాయంత్రం మిల్లులో సోమవారం సాయంత్రం 4 గంటల వరకు దాదాపు 400 క్వింటాళ్ల దాకా బియ్యం ఆడించినట్లు తెలిసింది. అందులో ఉన్న వర్కర్లు, హమాలీలు 5 గంటల సమయంలో టీ తాగడానికి కని బయటికి వెళ్లి తిరిగివచ్చే సరికి పొగలు వస్తుండటంతో లోపలికి వెళ్లి చూశారు. మంటలు ఉవ్వెత్తున ఎగసి పడుతుండటంతో మిల్లు ఓనర్లకు, ఫైర్ స్టేషన్కు సమాచరం ఇచ్చారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న కొత్తకోట ఫైర్ ఇంజన్ మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. వనపర్తి ఫైరింజన్ సైతం మిల్లు వద్దకు చేరుకొని మంటలు అర్పే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు చెలరేగిన ప్రాంతంలో లక్షల మేర గన్నీ బ్యాగులు, బియ్యం మొత్తం అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద ఘటనతో సుమారు రూ.కోటి దాకా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. గత కొన్నిరోజుల క్రితం సాయిగోపాల ఇండోటెక్ రైస్ మిల్లులో టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి నట్లు దాంట్లో రైస్ మిల్లు ప్రభుత్వానికి చెల్లించవలసిన బాకీ పెద్ద మొత్తంలో ఉన్నాయని దానివల్ల ఈ సంఘటన జరిగి ఉండొచ్చని స్థానికులు పలు రకాల అనుమానాలు మాట్లాడుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న పెబ్బేరుపోలీసులు హుటాహుటినఅక్కడికి చేరుకొని విచారణ చేస్తున్నారు.



# రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారం

## గోపల్ దిన్నెలో కొనసాగిన రెవెన్యూ సదస్సు
## భూ సమస్యల పరిష్కారం కోసం 21 దరఖాస్తులు
## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గోపాల్‌దిన్నె రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



కలెక్టర్ తో మాట్లాడుతున్న గ్రామస్తులు..

**ఇటిక్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా ఇటిక్యాల మండలం ఎంపిక చేసినట్లు మండలంలోని పవి రెవెన్యూ గ్రామాలలో రైతులు భూ సమస్యలు ఉన్నవారు సదస్సులో భూ సమస్యలను కొరకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కొన్ని భూ సమస్యల పరిష్కారం కొరకు మీ సేవలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవిన్ సదస్సులోనే దరఖాస్తులు చేసుకొని ఉచితంగా పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ రైతులకు వివరించారు. సోమవారం మండల పరిధిలోని గోపల్‌దిన్నె గ్రామంలో మొదటిరోజు ప్రారంభమైన రెవెన్యూ సదస్సు తహసిల్దార్ వీరభద్రప్ప అధ్యక్షతన ప్రారంభ కాగా ఈ రెవెన్యూ సదస్కు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంతకు ముందు భూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాలకు రైతులు వెళ్లేవారని కానీ ఇప్పుడు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ద్వారా మండలంలోని రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి భూ సమస్యల కోసం దరఖాస్తులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి విచారణ అనంతరం భూ సమస్యలు పరిష్కారం జరుగుతుందని వచ్చే నెల జూన్ 2 నుండి అన్ని మండలాలలో భూభారతి చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తారని ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేసి అలాగే రిసిప్ట్ కూడా ఇవ్వనున్నారని రైతులు దరఖాస్తులు చేసుకున్నా అనంతరం విచారించి ఈ నెలాఖరులోగా భూ సమస్యల దరఖాస్తులకు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు వారి దృష్టికి గ్రామంలోని 1 నుండి 20 సర్వే నంబర్ల వరకు దాదాపు 100 ఎకరాలకు పైగా మార్కెట్ విలువ ఎకరాకు 25 లక్షలుగా ఆన్‌లైన్‌లో నమోదు కావడం వల్ల భూములు అమ్మడానికి కొనుగోలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని మార్కెట్ విలువ తగ్గించేలా చూడాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా 3 సర్వే నంబర్లు మన్యం భూములు కొందరు పేర్లపై నమోదయి ఉన్నాయని కానీ వాళ్ళ కుటుంబాలకు ఆ భూమి రికార్డులలో చేర్చాల్సి ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఇంకా పలువురు రైతులు భూ సమస్యలను కలెక్టర్‌కు చెప్పుకున్నారు. గోపల్‌దిన్నె రెవెన్యూ సదస్సులో వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం 21 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రెవెన్యూ సదస్సులో 2 టీములుగా అధికారులను ఏర్పాటు చేసి గ్రామానికి సంబంధించిన భూ రికార్డులను అన్ని సిద్ధంగా ఉంచుకొని రైతుల అడిగిన భూ సమస్యలను రికార్డులను చూసి వారికి భూముల వివరాలను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరభద్రప్ప, ఎర్రవల్లి తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, మండల వ్యవసాయ అధికారి రవికుమార్, రెవిన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు మనోహర్, నరేష్, ఆర్ఐ మదన్ మోహన్, మండల సర్వేయర్ దౌలమ్మ, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మహేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు కృషిచేయాలి



సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, మే 5 ప్రభాతవార్త:** విద్యుత్ భారాన్ని తగ్గించుకొని ఆర్థిక లాభాన్ని పొందేందుకు గ్రామాల్లో సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో రెడ్కో, విద్యుత్, లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ విద్యుత్ వాడకాన్ని తగ్గించుకొని దీర్ఘకాలికంగా ఆదాయం సముపార్జించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తుందని ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రెడ్కో యండి మనోహర్‌రెడ్డిని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పి.యం. సూర్య ఘర్, పి.యం. కుసుమ్ పథకాలను అమలు చేస్తుందన్నారు. 5000 గృహాల కంటే ఎక్కువ ఉన్న రెవెన్యూ గ్రామాల్లో మోడల్ సోలార్ విలేజెస్ పోటీలను నిర్వహిస్తుందని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ గృహాలు సోలార్ ప్యానెల్ పెట్టుకొని విద్యుత్ ఆదా చేస్తాయో అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్ ఉపకరణాలకు రూ. ఒక కోటి అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ పొలంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖకు అమ్ముకోవడం వల్ల ఒక యూనిట్ కు 3.13 పైసలు సంపాదించుకోవచ్చునని. పి.యం. సూర్య ఘర్ పథకంలో గృహ సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తుందన్నారు. కుసుమ్ పథకం కింద అయితే బ్యాంక్ ద్వారా 75 శాతం రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందులో 4 శాతం బ్యాంక్ వడ్డీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. జిల్లాలో సౌర విద్యుత్ ప్యానెల్ విస్తరణకు పంచాయతీ సెక్రెటరీ లు, ఎంపీడీఓలతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సౌర విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు మీసేవ కేంద్రంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో మీసేవ కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇప్పించాలని రెడ్కో డియంని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రెడ్కో డియం మనోహర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖర్, డిఎల్‌పిఒ రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచాలి

## బీసీ రిజర్వేషన్ల జేఏసీ నాయకులు డా. అజయ్ కుమార్ యాదవ్



సమావేశంలో అభివాదం తెలుపుతున్న బిసి జేఏసీ నాయకులు

**చిన్నంబావి, మే5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో, దేశంలో బీసీ రిజర్వేషన్లను పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెంచి వెనకబడిన వర్గాలకు విద్యా ఉద్యోగ రాజకీయాలలో న్యాయం చేయాలని బీసీ రిజర్వేషన్ల జేఏసీ డా.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చిన్నంబాయి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై పార్టీలకతీతంగా జేఏసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొ॥ మల్లికార్జున్, విజయ్ కుమార్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇటీవల 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ తీర్మానించి బిల్లు ఆమోదానికి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపించిన బిల్లును రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ వర్గాలకు రిజర్వేషన్లు పెంచాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జన గణనలు కులగలను చేపట్టడం హర్షించదగ్గ విషయమని, దీంతో దేశంలో అన్ని వర్గాలకు రిజర్వేషన్లు పెంపు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో, మండలాలలో కమిటీలు ఏర్పాటు చేసి, 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించమని అన్నారు. ఈనెల 18 నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఈదన్న యాదవ్, ఉపాధ్యక్షులు రామచంద్ర సాగర్, తెలుగు కురుమూర్తి,భాస్కర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, కార్యదర్శులుగా కృష్ణమూర్తి నాయుడు, బిచ్చన్న సాగర్, ప్రచార కార్యదర్శిగా గంగాధర్ యాదవ్ తదితరులతో పాటు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీనాయకులు వాకిటి ఆంజనేయులు, బీసీ టీచర్స్ సంఘం నాయకులు చీర్ల భాస్కర్, రాష్ట్ర నాయకులు పచ్చిపాలసుబ్బయ్య, సురేష్‌బాబు, తాలూకా నాయకులు కాశన్న యాదవ్, రాములు యాదవ్, దేగశేఖర్, నాగరాజు, మేకల శేఖర్, సుమంతు, ఆంజనేయులు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గోపాల్, నరసింహ యాదవ్, పెద్ద మల్లయ్య మాదాసి కురువ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు

- 6,9 తరగతుల విద్యార్థులకు అవకాశం
- డీఈఓ ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 5 ప్రభాతవార్త:** జిల్లా స్థాయిలో, వివిధ మండలాల స్థాయిలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులకు ఆసక్తిగల విద్యార్థులు హాజరుకావాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ కోరారు.జిల్లాస్థాయిలో 1)రోబోటిక్స్, సైన్స్ ప్రయోగాలు, ఏఐ, అబాకస్ 2)షటిల్ 3)బ్యాడ్మింటన్ 4)చెస్ 5)క్యారమ్స్ 6) క్రికెట్ 7) అథ్లెటిక్స్ క్రీడలలో ఆసక్తిగల విద్యార్థులు మే 7వ తారీకు నుంచి మొదలయ్యే శిక్షణ శిబిరంలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు ఈ విద్యార్థులకు 15 రోజులపాటు ఉదయం సమయంలో రెండు గంటలు వారికి ఆసక్తిగల అంశంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించబడనని తెలిపారు. రోబోటిక్ సంబంధించి మూడు ఉన్నత పాఠశాలలో శిక్షణఇస్తున్నారు. బేసిక్ ప్రాక్టీసింగ్ స్కూల్, మోడల్ బేసిక్ స్కూల్, గాంధీ రోడ్ స్కూల్, క్రికెట్‌కి సంబంధించి ఆసక్తి గల విద్యార్థులు మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ క్రికెటర్ అసోసియేషన్, సత్యమన్న కాలనీ, బోయపల్లి రోడ్‌యందు నిర్వహించబడును అని తెలిపారు. అదే విధంగా మిగతా క్రీడలైన షటిల్ బ్యాడ్మింటన్ చెస్ క్యారమ్స్ అథ్లెటిక్స్ ఇవన్నీకూడా డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడునని తెలిపారు.కావున ఆసక్తిగల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ పేర్లను డిఎస్ఎ స్టేడియంలోని ఉమేష్ కంప్యూటర్ ఆపరేటర్‌తో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# ప్రజా పాలనలో రైతులకు తప్పని గోసలు

## గన్ని బస్తాల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి రావడం దారుణం
## బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**ధన్వాడ, మే5 ప్రభాతవార్త:** రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో లేక, పండించిన ధాన్యం అమ్మటానికి మిలర్ల నుండి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుంటే జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రైతులు గన్ని బస్తాల కోసం రొడ్లెక్కే పరిస్థితి రావడం అత్యంత దారుణమన్నారు. ఒకపక్క రైతులు పండించిన పంటలను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే కనీసం సమస్యను పరిష్కరించే ధ్యాస ప్రజాపాలనఎమ్మెల్యేలకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్లప్పుడే రైతులు,ప్రజలు గుర్తొస్తారా అంటూ ప్రశ్నించారు. ప్రజల పాలన అంటూ నిరంతరం ఆర్భాటాలు చేయడం తప్ప ప్రజా,రైతు సమస్యలుపరిష్కరించే సోయి అధికార పార్టీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. తక్షణమే రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో ఉంచి, రైతులను ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యంగ్ ఇండియా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**పెబ్బేరు మే 5 ప్రభాతవార్త:** విద్యార్థులు వేసవి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న వేసవి శిబిరాన్ని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహానంది సందర్శించి కోరారు. రాష్ట్ర విద్యా శాఖ సూచన మేరకు వనపర్తి జిల్లాలో 50 స్కూల్ లో వేసవి శిబిరాలు ఓపెన్ అయియున్నారు ఆయన సోమవారం యంగ్ఇండియా శిక్షణా శిబిరాన్నిహై స్కూల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో నలభై రోజులపాటు ప్రాథమిక ,ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణా కాలంలో పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు, గణితంలో బేసిక్స్,ఇతర సబ్జెక్ట్‌లతో పాటు చెస్ క్యారమ్స టెన్నిస్ గ్రామీణ ఆటలలో శిక్షణను ఇవ్వడంజరుగుతుందన్నారు.ఆయా సబ్జెక్టులలో నిపుణులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. యాపర్ల లో90 మంది విద్యార్థులను వేసవి శిబిరం లో ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్,గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి,స్వరాజ్యం బాబురెడ్డి,ఉపాధ్యాయులు మైనొద్దీన్,ఈశ్వర్,స్వచ్ఛంద సేవకులు ,అనూష,కవిత,సరిత, శివాని దాదాపు 90 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

# మహిళ గర్భం నుండి 4కిలోల క్యాన్సర్ కణితి తొలగింపు

**నారాయణ పేట టౌన్, మే 5 ప్రభాతవార్త:** దామర్గిద్దకు చెందిన ఉశంతమ్మ అనే మహిళా గత కొన్ని నెలలుగా కడుపులో ఉన్న 4కిలోల క్యాన్సర్ కణితితో బాధపడుతూ గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్‌లో వైద్యులను సంప్రదించగా మహబూబ్‌నగర్ కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు రాజ్‌కుమార్ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు గీత ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స తో ఆ మహిళా గర్భంలోగల 4 కిలోల క్యాన్సర్ కణితిని తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులతో పాటు ఉసేనమ్మ కుటుంబీకులు బంధువులు పలువురు ఆపరేషన్ చేసి కణితిని విజయవంతంగా తొలగించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మా ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 05 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బండోనిపల్లి గ్రామంలో ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి స్థలాలకు 1995వ సంవత్సరంలో , అప్పటి పట్టేదారులైన సుధాకర్‌రెడ్డి, కొండల్ రెడ్డిల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు పట్టా మార్పిడి చేయకుండా కాలం వెలదీస్తున్నారని గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 300 సర్వే నెంబర్లు కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేశారని, సీసీ రోడ్లు వేయకుండా అడ్డుపడుతున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అలాగే పట్టాలు అందించిఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్ రెడ్డి శంకరయ్య, నిరంజన్, సందమల్ల కిషోర్, కేశమల్ల దేవయ్య, అంజయ్య,బాలమ్మ, కళమ్మ, అనసూయ, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

# పీయు డిగ్రీ పరీక్షలు వాయిదా




**మహబూబ్‌నగర్, మే 5 ప్రభాతవార్త :** నేటి నుండి పాలమూరు విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగే డిగ్రీ పరీక్షలు వాయిదా పడినట్లు పాలమూరు విశ్వవిద్యాలయం ప్రకటించినలో తెలిపారు. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని పీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెల్లడించారు.